# కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి



బోథ్‌లో ప్రచారం చేస్తున్న కన్వీనర్, నాయకులు



ఇచ్చోడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నేరడిగొండ: వడూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



సొనాల: కోట గ్రామ ప్రచారం లో ఎంపీపీ తుల శ్రీనివాస్



భీంపూర్: కామట్‌వాడ చేలలో కూలీలకు పథకాలు వివరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

- ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు
- ఇంటింటికీ వెళ్తూ పథకాలపై ప్రచారం
- కారు గుర్తుకు ఓటేయాలని పిలుపు

బోథ్, అక్టోబర్ 30: సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రాంనగర్, సాంగ్వి గ్రామాల్లో సోమవారం ప్ర చారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నా రు. 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్‌కిట్ వంటి పథకాలతో పాటు ప్రస్తుతం పింఛన్లు, రైతుబంధు పెంపు, గృహ లక్ష్మి, బీసీబంధు, బీమా వంటి పథకాలు అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిందన్నారు. బోథ్ అభ్యర్థి జాదవ్ అనిల్‌ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సొసైటీ చైర్మన్ కే ప్రశాంత్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, మల్లెపూల సుభాష్, రమణాగౌడ్, జీ నారాయణ, బీమ బుచ్చన్న, బీరం రవీందర్‌యాదవ్, సత్యనారాయణ సోలంకి, ఎస్వీ రమణ, రఫీ, దీటి దేవిదాస్, భీంరావ్, రఫీ, గంగాధర్, వాహిద్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే రైతు రాజ్యం

భీంపూర్,అక్టోబర్ 30: రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌తోనే రైతు రాజ్యం ఉంటుందని భీంపూర్ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ అన్నారు. బీఆర్ఎస్ జిల్లా ప్రతినిధి గడ్డం లస్మన్న, మండల కన్వీనర్ మేకల నాగయ్యతో కలిసి కామట్‌వాడ, గోవింద్‌పూర్ , జెండాగూడ తదితర గ్రామాల్లో సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. పంటచేలకు వెళ్లి రైతులు,కూలీలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ రైతుబంధు, రైతు బీమా , ఉచిత విద్యుత్, సాగునీటి వసతితో ఇపుడు ప్రతి గ్రామంలో పల్లెప్రగతి, ప్రతి చేనులో పచ్చదనం కనిపిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. కొత్త మండలంగా భీంపూర్ ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. సర్పంచులు నిమ్మ వేణుయాదవ్, తాటిపెల్లి లావణ్య , మడావి లింబాజీ, కృష్ణ, బాదర్, నాయకులు మార్సెట్టి అనిల్, షేక్ అఫ్రోజ్, జీ నరేందర్, సంజీవ్‌రెడ్డి, గౌడి నారాయణ, ఎం.కల్చాప్ యాదవ్, గంగన్న, ముకుంద సంతోష్, జహూర్‌అహ్మద్, నితిన్, తదితరులున్నారు.

## బజార్‌హత్నూర్‌లో బీఆర్ఎస్ దూకుడు

బజార్‌హత్నూర్,అక్టోబర్ 30: బజార్‌హత్నూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా దూసుకెళ్తున్నది. అందరికంటే ముందుగానే జనంలోకి వెళ్లిన గులాబీ దళం ప్రజలతో మమేకమవుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మండలంలోని గులాబ్ తండా, ఎస్సాపూర్ తదితర గ్రామాల్లో సోమవారం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల కన్వీనర్ నానం రమణ మాట్లాడుతూ .. పేదల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఆభ్యర్థి అనిల్‌జాదవ్‌ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు అల్కెగణేశ్, కొత్త శంకర్, చిల్కూరి భూమయ్య, సూది నందు, చట్ల గజ్జాయ్య, బొడ్డు, శ్రీనివాస్, మడిగే రమణ, పడిపెల గంగయ్య, కర్వాల మధుకర్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.



భీంపూర్: గోవింద్‌పూర్‌లో ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

## ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

తాంసి, అక్టోబర్ 30: రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని జడ్పీటీసీ తాటిపల్లి రాజు అన్నారు. మండలంలోని బండల్ నాగపూర్ గ్రామంలో సోమవారం ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డితో కలిసి ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులందరూ ఏదో ఒక పథకం పొందుతున్నారని తెలిపారు. అనిల్ జాదవ్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని, కప్పర్ల గ్రామంలో మంగళవారం నిర్వహించే బీఆర్ఎస్ ఇంటింటా ప్రచార కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖారఘు, సర్పంచ్‌లు గంగుల వెంకన్న, అలాలి జ్యోతి నర్సింగ్, సదానందం, అండె అశోక్, మండల కన్వీనర్ అరుణ్, బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, రజినీకాంత్ రెడ్డి, వెంకట రమణ, రాంచందర్ రెడ్డి, శంకర్, సిరిగిరి దేవేందర్, సునీల్, సురేశ్, రమేశ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ధనుంజయ్, నారాయణ, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దయానంద్ పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేయండి..

ఇచ్చోడ, అక్టోబర్ 30: మండలంలోని డాబా(కే),(బీ) గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పై సోమవారం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి అనిల్ జాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముండే పాండు, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, మాజీ కన్వీనర్ మేరాజ్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ కృష్ణకుమార్, సర్పంచ్ బత్తుల గంగారాం, ఉప సర్పంచ్ రుద్రాక్ష, రూమ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు జమిడి సర్పంచ్ సుభాష్ పటేల్, నరాల శ్రీనివాస్, నర్వడే రమేశ్, సాబీర్, మతిన్, ఎంపీటీసీ వెంకటేశ్, దయాకర్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ గంగాధర్, గోపుల వినోద్, గజ్జరాం, సోమన్న, రమణయ్య, షేక్ ముస్తఫా, సర్పంచ్ ఫరీద్, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, బద్ధం పురుషోత్తం రెడ్డి, అరుగుల గణేశ్, కలీం, భీంరావ్, రాజేశ్వర్ ఉన్నారు.

## ఇంటింటా ప్రచారం..

నేరడిగొండ, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను ప్రజలు ఆదరించి రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్, మాజీ చైర్మన్ సాబ్లె నానక్‌సింగ్ కోరారు. మండలంలోని కుప్టి, కుమారి, తర్నం గ్రామాల్లో సోమవారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాయమాటలను నమ్మొద్దని అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. జాదవ్ అనిల్‌ను బోథ్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. ఎన్నికల మ్యానిఫెస్టో మినీ పోస్టర్లను అందించి ఓట్లను అభ్యర్థించారు. సర్పంచ్ రాజుయాదవ్, సీనియర్ నాయకులు గడ్డం భీంరెడ్డి, నాయకులు హనుమయ్య, అరుణ్, తులసీదాస్, లస్మన్న, కమలాకర్ ఉన్నారు.

## సొనాలలో ప్రచారం..

సొనాల, అక్టోబర్ 30: సొనాల మండలంలోని కోట, ఘన్‌పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే తమ బలమని ఎంపీపీ తుల శ్రీనివాస్ తెలిపారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, కోట సర్పంచ్ పూజ–సంగ్రామ్, ఎంపీటీసీ జమునారాజేశ్వర్, ఘన్‌పూర్ సర్పంచ్ శకుంతలాగులాబ్ సింగ్, రోహిదాస్, హరీశ్, సుగుణాకర్, సుధీర్ రెడ్డి, నరేందర్, ముఖేశ్, గజానంద్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు ఓటేస్తే కరెంట్ ఖతం

బజార్‌హత్నూర్ అక్టోబర్ 30: మాయమాటలు నమ్మి కాంగ్రెస్ కు ఓటేస్తే.. ఇగ కరెంట్ ఖతమే.. మళ్లీ పాత కథే అవుతుందని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ సూచించారు.

- బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్
- బజార్‌హత్నూర్ మండలంలో ప్రచారం

మండలంలోని కొల్హారి, భూతాయి, చందూనాయక్ తండా, వంజార భూతాయి, కొలాంగూడ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించగా ఆయా గ్రామాల్లోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా కొల్హారి గ్రామంలో పర్యటించి గ్రామంలోని వాడవాడల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వనికే పట్టం కట్టాలని ఆయన కోరారు. అనంతరం చందూనాయక్ తండా వెళ్తున్న రోడ్డు మార్గం గుండా జాతర్ల గ్రామ సమీపంలోని పంట పొలాల్లోని రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలది అధికార యావ అయితే బీఆర్ఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో ఆభివృద్ధి చేశారని, కేసీఆర్ పాలనలో ప్రజ ల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేసినట్లు తెలిపారు. ప్రజలు కారు గుర్తుకే ఓటు వేసేందుకు రెడీగా ఉన్నారని, ప్రజా ఆశీర్వాద యాత్రనే ఇందుకు నిదర్శనమన్నారు. చందునాయక్‌తండా, వంజారభూతాయి, కోలాంగూడ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గంగ, అనిత, జ్ఞానేశ్వర్, సాయన్న, పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, నాయకులు నానం రమణ, చిల్కూరి భూమయ్య, చట్ల గజ్జయ్య, కొత్త శంకర్, దీశి రమణ, పవన్‌కుమార్, ప్రశాంత్ మహారాజ్, అల్కెగణేశ్, మడిగే రమణ, బొడ్డు శ్రీనివాస్, మడిగే రమేశ్, తండ్రా శ్రీనివాస్, నారడి మల్లేశ్, భోజన్న, అజయ్, జనార్దన్, యోగి, మునేశ్వర్ నారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని సుంగుగూడ, చిన్నమియా తండా గ్రామానికి చెందిన గ్రామ పటేళ్లు, నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.



రైతులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్



బైక్ ర్యాలీలో పాల్గొన్న అభ్యర్థి అనిల్ జాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు